క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

భువనగిరి : పట్టణంలోని పోలీస్ స్టేషన్, రైతు బజార్, కోర్టు, బస్టాండ్‌కు ఎదురుగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల, పాఠశాలతో పాటు రోడ్డు ఇరుపక్కల ఉన్న వాణిజ్య సముదాయాలకు గురువారం ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ పట్టణ ఏఈ సాయికృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా ప్రాంతాల్లోని విద్యుత్ వినియోగదారులు గమనించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

నేడు నీటి సరఫరా నిలిపివేత

భువనగిరిటౌన్ : మున్సిపాలిటీ పరిధిలో గురువారం మంచి నీటి సరఫరా నిలిపివేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ పి.రామాంజులరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సైనిక్‌పురి మెయిన్ పైప్‌లైన్ మరమ్మతులు కారణంగా నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు నీటిని పొదుపుగా వాడుకొని సహకరించాలన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



భువనగిరిరూరల్ : ఎల్‌ఓసీ అందజేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరిరూరల్ : మండలంలోని అనాజీపురం గ్రామానికి చెందిన మహమ్మద్ అలీమ్ భార్య మహమ్మద్ రుక్సానాకు మంజూరైన ఎల్‌ఓసీని బుధవారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో బొల్లెపల్లి కుమార్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని టేకులసోమారం గ్రామానికి చెందిన మహేష్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ. 45వేల చెక్కును బుధవారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

మోత్కూరు : మండల కేంద్రానికి నిలిగొండ సైదులుకు సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన రూ. 37500 చెక్కును బుధవారం జిల్లా కాంగ్రెస్ నాయకుడు పైళ్ల సోమిరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొత్తపల్లి వెంకటేశ్వర్లు, లింగాల జైపాల్‌రెడ్డి, కౌన్సిలర్ పురుగుల వెంకన్న, కారుపోతుల శ్రీనివాస్, ముద్దం జయశ్రీ, రంగారెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదు

భూదాన్‌పోచంపల్లి : జూలూరు పీఏసీఎస్‌లో అక్రమాలు జరిగాయని అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని పీఏసీఎస్ చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ అందెల లింగంయాదవ్ అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జూలూరులో సొసైటీలో చైర్మన్, సీఈఓ కలిసి అక్రమాలకు పాల్పడ్డారని ఇటీవల సొసైటీ మాజీ వైస్‌చైర్మన్, మాజీ డైరెక్టర్లు తనపై నిరాధార ఆరోపణలు చేస్తే వారిపై తగిన చర్య తీసుకుంటామని హెచ్చరించారు.

పలువురికి ఆర్థికసాయం

చౌటుప్పల్ : తల్లిదండ్రులను కోల్పోయిన మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామానికి చెందిన వంగూరి అనూషకు రాజీవ్ స్మారక ట్రస్ట్ ప్రకటించిన రూ.15వేల ఆర్థికసాయాన్ని బుధవారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రధాన కార్యదర్శి ఎంఏ.ఖయ్యూం, ట్రస్టు కార్యదర్శి నల్ల నర్సింహ, కౌన్సిలర్ కొయ్యడ సైదులు, లక్కారం మాజీ సర్పంచ్ పాశం సంజయ్‌బాబు, నాయకులు బోయ రామచంద్రం, లందగిరి భీమయ్య, శామకూర రాజయ్య, నందగిరి యాదయ్య, ఐలయ్య, గాలయ్య, బాలరాజు, సునీల్, సదా, జాని తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మోటకొండూరు మండలం కదిరేణిగూడెం గ్రామానికి చెందిన వేముల రమేష్ ఇటీవల మృతి చెందాడు. మండలంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల 1996–97 బ్యాచ్ పూర్వవిద్యార్థులు బుధవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ. 18వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో చెరుకు విష్ణు, కొరె బీరప్ప, రాము, అశోక్, సత్తిరెడ్డి, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని పారుపల్లి గ్రామానికి చెందిన భూపతి యాదగిరి ఇటీవల మృతి చెందాడు. బుధవారం గ్రామానికి చెందిన జైభీమ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి రూ. 5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు భూపతి కిషన్, శ్రీకాంత్, భూపతి రాజు, తాటికాయల సిద్దులు, భూపతి నాగరాజు, మోత్కుపల్లి నవీన్, భానుచందర్, భరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు: మండలంలోని కోతులారం గ్రామానికి చెందిన కత్తుల బుచ్చమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. బుధవారం ఆమె మృతదేహాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు వట్టికోటి శేఖర్ సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏపూరి యాదయ్య, పందుల అంజయ్య, గుండు రవీందర్, చిన్న కృష్ణయ్య, ఏర్పుల అంజయ్య, హనుమయ్య తదితరులు ఉన్నారు.

నాలుగేళ్లుగా నిలిచిన పనులు

- బాలుర ఉన్నత పాఠశాలలో అసంపూర్తిగా తరగతి గదుల నిర్మాణం
- స్లాబ్ వరకు నిర్మించి వదిలేసిన వైనం
- సరిపడా తరగతి గదులు లేక విద్యార్థుల ఇబ్బందులు



అసంపూర్తిగా ఉన్న అదనపు తరగతి గదులు

రాజాపేట : మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో నిర్మించ తలపెట్టిన అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు నాలుగేళ్లయినా పూర్తి కాలేదు. బాలుర ఉన్నత పాఠశాలలో ఐదు అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం 2019లో డిసెంబర్‌లో ఆర్‌ఎంఎస్‌ఏ నిధుల నుంచి రూ. 60లక్షల మంజూరయ్యాయి. దీంతో అదనపు తరగతుల భవన నిర్మాణ పనులు ప్రారంభించారు. కానీ నేటికీ ఆ పనులు మాత్రం పూర్తి కాలేదు. సకాలంలో బిల్లులు రావడం లేదనే సాకుతో నాలుగేళ్ల క్రితం పనులు నిలిపివేసిన కాంట్రాక్టర్.. ఇంతవరకు తిరిగి పనులు ప్రారంభించలేదు.

ఇరుకు గదుల్లోనే..

మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మొత్తం 364 మంది విద్యార్థులు ఉండగా 10 తరగతి గదులు, ఒక కార్యాలయం, కంప్యూటర్, సైన్స్ ల్యాబ్‌ల గదులతో పాటు మొత్తం 13 గదులు ఉండాల్సి ఉంది. అయితే తొమ్మిది గదులు మాత్రమే ఉన్నాయి. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు లేకపోవడంతో ఇరుకుగా ఉన్న కంప్యూటర్ గదిలో, వరండాల్లో విద్యార్థులను కూర్చొపెట్టి తరగతులు నిర్వహిస్తున్నారు. ఏళ్లుగా విద్యార్థులు ఇబ్బందులు పడుతూ విద్యనభ్యసిస్తున్న పట్టించుకునే నాథుడే లేదని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నిలిచిపోయిన భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలని పలువురు కోరుతున్నారు.

ఇబ్బంది పడుతున్నాం



పాఠశాలలో విద్యార్థులకు సరిపడా తరగతి గదులు లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నాం. కంప్యూటర్, రేకులషెడ్డు, వరండ, చెట్లకింద కూర్చోబెట్టి విద్యాబోధన చేస్తున్నారు. పాఠాలు బోధిస్తున్న సమయంలో బయట శబ్దాలకు, దుమ్ము ధూళికి సరిగా పాఠాలు అర్థం కావడంలేదు.

–భూక్యా శ్రీకాంత్, 9వ తరగతి విద్యార్థి

కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాం



పాఠశాలలో ఆర్‌ఎంఎస్‌ఏ నిధులతో అదనపు తరగతుల నిర్మాణ పనులు చేపట్టారు. నాలుగేళ్లు అవుతున్న నిర్మాణ పనులు పూర్తికాలేదు. విద్యార్థులకు సరిపడా తరగతిగదులు లేక ఇబ్బంది పడుతున్నారు. నిలిచిపోయిన పనుల విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాం.

– సట్టు జయంత, ప్రధానోపాధ్యాయురాలు

బిల్లులు రాక పనులు నిలిచిపోయాయి

పాఠశాల అదనపు తరగతిగదుల నిర్మాణ పనులు నిధులు రాకపోవడంతో పనులు నిలిచిపోయింది. ఇప్పటివరకు చేసిన పనులు రూ. 26లక్షలకు సంబంధించిన ఒక్క బిల్లుకూడా రాలేదు. బిల్లులు వస్తే మిగతా పనులు పూర్తి చేయిస్తాం. బిల్లు పెండింగ్ ఉన్న విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాం.

– శివకుమార్, స్పెషల్ ఏఈ

గంధం ఊరేగింపు



గంధం ఊరేగింపు చేస్తున్న ముస్లింలు

భువనగిరిటౌన్ : పట్టణంలోని హజరత్ లాల్ షా వలి బాబా రహమతుల్లా అలై దర్గా గంధం ఊరేగింపును బుధవారం దర్గా ముతవల్లిలు ఎండీ ఇంతియాజ్ అహ్మద్, ఎండీ ఇస్తియాక్ అహ్మద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఇస్లాంపూర మజీద్ నుంచి డప్పు,చప్పుళ్లతో కల్మ నాతే షరీఫ్ పఠిస్తు సమద్ చౌరస్తా వద్ద ఉన్న దర్గా వరకు ఊరేగింపు కొనసాగింది.అనంతరం దర్గా పై పూల చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్‌చిస్తీ, మున్సిపాలిటీ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, హైకోర్టు అడ్వకేట్ యూసుఫ్ జాన్, మెడికల్ హెల్త్, అండ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు అహ్మద్ జమాల్ షరీఫ్, కాంగ్రెస్ పార్టీ పట్టణశాఖ అధ్యక్షులు కూరవెంకటేశం, ఫారూఖి, సయ్యద్ రఫీఖ్, కామ్రాన్, హుస్సేన్ రెయ్యాన్, మొఖ్తార్, రిదా ఉన్నారు.

మంచి నీటి క్యాన్ల పంపిణీ



మంచినీటి క్యాన్లు పంపిణీ చేస్తున్న నాయకులు

వలిగొండ : మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన బీజేపీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కొత్త రామచందర్ సమకూర్చిన మంచినీటి క్యాన్లను బుధవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు సీఎన్ రెడ్డి, కొప్పుల యాదిరెడ్డి రెడ్డి, బంధారపు లింగస్వామి, బోళ్ల సుదర్శన్, రాచకొండ కృష్ణ, రంజిత్ రెడ్డి, నాగరాజు, వెంకటేశం పాల్గొన్నారు.

ఫార్మసీ విద్యకు ఉజ్వల భవిష్యత్

యాదగిరిగుట్ట రూరల్: ఫార్మసీ విద్యకు ఉజ్వల భవిష్యత్ ఉందని త్రీడీ ఫైయింగ్ ల్యాబ్ ఫౌండర్ డాక్టర్ కటకం ప్రకాశ్, జెనిసిస్ రీసెర్చ్ ల్యాబ్ డా. ఎన్. శ్రీరామ్ అన్నారు. మండలంలోని వంగపల్లి గ్రామంలోని స్వామి వివేకానంద ఫార్మసీ కళాశాలలో మొదటి సంవత్సరం బీ. ఫార్మసీ కళాశాల విద్యార్థులకు బుధవారం నిర్వహించిన ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌లో వారు పాల్గొని మాట్లాడారు. ఫార్మసీ విద్యతో అనేక ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయన్నారు. అనంతరం విద్యార్థులకు అడ్వాన్సెస్ త్రీడీ ప్రింటింగ్‌పైన, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఇన్ సైంటిఫిక్ రిసెర్చ్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ కె. ఉదయ్ కుమార్, ప్రిన్సిపాల్ కె. హేమామాలిని, హెచ్‌ఓడీ మత్స్యగిరి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు కనీస వేతనం ఇవ్వాలి



మాట్లాడుతున్న కలకొండ కాంతయ్య

భువనగిరిటౌన్ : ఉపాధి కూలీలకు కనీస వేతనం ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలకొండ కాంతయ్య డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి సమావేశాన్ని బుధవారం పట్టణ కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకానికి కేటాయించిన బడ్జెట్లో కోతలు విధిస్తూ పెట్టుబడుదారులకు అనుకూలంగా వ్యవహరిస్తుందన్నారు. వ్యవసాయ కార్మిక సంఘాన్ని బలోపేతం చేసుకుని వ్యవసాయ కూలీల హక్కులను సాధించే దిశగా పోరాటాలు చేస్తామన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను నెరవేర్చాలని లేని పక్షాన సీపీఐ వ్యవసాయ కార్మిక సంఘం తరపున ఆందోళన నిర్వహిస్తుందన్నారు. ఉప్పల ముత్యాలు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంజి వీరస్వామి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేశ్, జంగమ్మ కొమ్ము దయాకర్, వడ్లకొండ భారతమ్మ ,పరశురాములు, ఓదేలు, ఎండీ నయీమ్, సాయిలు పాల్గొన్నారు.

ఘనంగా అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన



విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవంలో పాల్గొన్న భక్తులు

బొమ్మలరామారం : మండలంలోని మర్యాల గ్రామంలో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో అభయాంజనేయ స్వామి, గణాధిపతి, శివలింగం, నంది, , నవ గ్రహ, జంట నాగుల విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలను బుధవారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు సుధగాని హరిశంకర్ గౌడ్, అభయాంజనేయ స్వామి ఆలయ నిర్మాణదాత పాముల పర్తి రమేష్‌చారి, ఆలయ కమిటి సభ్యులు పాములపర్తి రామబ్రహ్మం చారి, పులిమామిడి శ్రీనివాస్‌చారి, విఠల్‌చారి, బాలబ్రహ్మచారి, పాములపర్తి నరేష్‌చారి, భిక్షపతిచారి, రాందాస్‌చారి, బాల్‌చారి, మచ్చ సంపత్ కుమార్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి



బొమ్మలరామారం : తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

బొమ్మలరామారం : గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ శ్రీనివాస్‌రావుకు అందజేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దాసరి పాండు, ర్యాకల శ్రీశైలం, సల్లూరి కుమార్, గోలనుకొండ బ్రహ్మచారి, సాయిలు, రవి, వెంకటేషం,పున్నమ్మ, యాదయ్య, దేవమ్మ, నరేష్, భూలక్ష్మి, నాగరాజు, భిక్షపతి, లక్ష్మయ్య, స్వామి, దేవేందర్ పాల్గొన్నారు.

ఇంటింటికీ సీపీఎం

భువనగిరి రూరల్ : మండలంలోని బస్వాపురం గ్రామంలో బుధవారం ఇంటింటికీ సీపీఎం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు దయ్యాల నరసింహ మాట్లాడుతూ కొండపోచమ్మ రిజర్వాయర్ ద్వారా బస్వాపురం గ్రామానికి సాగు నీరందించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాసాల వెంకటేష్, మధ్యపురం బాల్ నరసింహ, మచ్చ భాస్కర్, నరాల చంద్రయ్య, ఉడత విష్ణు, రాసాల దేవేందర్, ఉడుత వెంకటేష్ పాల్గొన్నారు.

అర్హులందరికీ రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

మోత్కూరు : అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా విజయోత్సవ సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటన్నారు. ఈ సమావేశంలో సీపీఎం సీనియర్ నాయకుడు పసునూరి చంద్రారెడ్డి, మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, పానుగుల రమేష్, కురుమేటి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు శాంతి కుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని మానాయికుంట గ్రామంలో నిర్వహించిన ఆ పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల వెంకటయ్య, ఆవిలమల్లు, టి .సైదులు, సుందరయ్య, శ్రీను పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

వలిగొండ : మండలంలోని వెల్వర్తి గ్రామంలో బుధవారం ముదిరాజ్ సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుర్రాల రాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ సంఘం బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బండి రవికుమార్, మారబోయిన పరుశ రాములు, నిమ్మల శేఖర్, సూరబోయిన దయాకర్, బత్తెపు శేఖర్, లింగస్వామి పాల్గొన్నారు.

ఎరువులు, విత్తనాల దుకాణాల్లో తనిఖీలు



ఎరువులు, విత్తనాల దుకాణంలో రికార్డులు తనిఖీ చేస్తున్న ఏఓ మల్లేశ్

భువనగిరి రూరల్ : పట్టణంలోని పలు ఎరువులు, విత్తనాల దుకాణాలను బుధవారం ఏఓ మల్లేశ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీ రేట్ల కంటే ఎక్కువ అమ్మితే చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలో డీఏపీ, యూరియా, కాంప్లెక్స్ ఎరువులు సరిపడా అందుబాటులో ఉన్నాయన్నారు. సింగిల్ సూపర్‌ఫాస్ఫేట్, కాంప్లెక్స్ ఎరువులతో పాటు నానో యూరియాను, నానో డీఏపీని రైతులు వాడి రసాయన ఎరువుల ఖర్చులు తగ్గించుకోవాలని సూచించారు. విత్తనాలు, ఎరువులు తీసుకున్న రైతులకు రశీదులు ఇవ్వాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయనవెంట ఏఈఓలు తదితరులు ఉన్నారు.

పూర్వ విద్యార్థిని నవ్యకు సన్మానం

భువనగిరి : గూగుల్ సంస్థలో ఉద్యోగం సాధించిన పట్టణంలోని విజ్ఞాన్ హైస్కూల్‌కు చెందిన పూర్వ విద్యార్థిని నవ్యను ఆ పాఠశాల కరస్పాండెంట్ పడిదాల జలేందర్ రెడ్డి బుధవారం ఆ పాఠశాల ఆవరణలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పురేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం



భువనగిరి : సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీజేపీ నాయకులు



యాదగిరిగుట్ట: సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలుపుతున్న నాయకులు



ఆలేరులో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీజేపీ నాయకులు



ఆత్మకూరు(ఎం) : సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

భువనగిరి : ప్రజా పాలన విజయోత్సవ సభలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిలపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్‌గుప్తా, పట్టణ కమిటీ అధ్యక్షుడు రత్నపురం బలరాం, నాయకులు నర్ల నర్సింగ్‌రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, నాయకులు రాము, వెంకట్, కృష్ణచారి,నర్సింహ్మారావు, నాగరాజు,మల్లికార్జున్, రాజశేఖర్ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : వరంగల్ సభలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ బుధవారం పట్టణ కేంద్రంలోని రైల్వేగేటు వద్ద సీఎం దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పూజారి కుమారస్వామి, పట్టణ అధ్యక్షుడు నంద గంగేష్, జిల్లా ఉపాధ్యక్షుడు జహంగీర్, కామిటికారి కృష్ణ, భోగ శ్రీనివాస్, తునికి దశరథ, కళ్లెం రాజు, శ్రీనివాస్, నరసింహారెడ్డి, సందీప్, మరళి, సంపత్, భాస్కర్, శంకర్, కిషన్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిపై వరంగల్ సభలో సీఎం రేవంత్ రెడ్డి అనుచిత వాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బండారు సత్యనారాయణ, నాయకులు లోడి వెంకటయ్య, బూడిద నర్సింహ, యాస శ్రీనువాసరెడ్డి, బండారు సాయి, గడ్డం స్వామి, కోరె రమేష్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ సభలో ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్, జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రచ్చ శ్రీనివాస్, మండల అధ్యక్షుడు గుంటుపల్లి సత్యం, జెల్ల భానుచందర్, సంతోష్, బుచ్చిబాబు, పట్టణ మందోజి నరేష్, బూడిద నవీన్, నల్ల వాసుదేవ రెడ్డి, వాల్మీకి అజయ్, వంశీ, గోపగాని ప్రసాద్, బండకింది సాయి, శ్రీకాంత్, శివరాత్రి శ్రీశైలం పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలో బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, బోళ్ల సుదర్శన్, కొప్పుల యాదిరెడ్డి రెడ్డి, రాచకొండ కృష్ణ, బంధారపు లింగస్వామి, శీలోజు శ్రీరాములు, బందారపు రాములు, ఆనంద్, పుల్లయ్య, మైసొల్ల మచ్చగిరి, లోడే లింగస్వామి, దయ్యాల వెంకటేశం, మందుల నాగరాజు, బైరు మల్లేశం, సంతోష్, మహేష్, అమరేందర్, రంజిత్ రెడ్డి, నరేష్, ఎల్లంకి మురళి, మైసొల్ల నరసింహ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ సభలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలకు నిరసిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు డబ్బీకార్ సాహేశ్, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, ఎన్నం శివకుమార్, గంజి బస్వలింగం, సుర్కంటి రంగారెడ్డి, మేకల చొక్కారెడ్డి, చెరుకు వెంకటేశం, గొలనుకొండ ప్రభాకర్, గోదాసు లింగస్వామి, ఎర్ర లక్ష్మణ్‌గౌడ్, ఒంటెద్దు సత్యం, బడుగు శ్రీకాంత్ పాల్గొన్నారు.

మోటకొండూర్: సీఎం రేవంత్‌రెడ్డి వరంగల్ సభలో ప్రధాని నరేంద్రమోదీ, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ తీవ్రం బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు తండ కృష్ణగౌడ్, నాయకులు పీసరి తిరుమల్‌రెడ్డి, చిర్ర రవీందర్, అనంతుల పాండురంగారెడ్డి, మల్ల అశోక్, ఆలేటి నాగరాజు, నర్సింహులు, భూమండ్ల సతీష్ పాల్గొన్నారు.

రాజాపేట : వరంగల్ సభలో భారత ప్రధాని నరేంద్ర మోదీపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు దాచపల్లి రాజు, నాయకులు మెండు భగవాన్‌రెడ్డి, బూర్గు శేఖర్‌రెడ్డి, కుమ్మరి లక్ష్మణ్, దాచపల్లి శ్రీను, శ్రీనునాయక్, మార్క శివ, బడిదె కృష్ణ, సాధన బోయిన శంకర్, ఐరేణి శ్రీధర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల పింఛన్ రూ.6వేలకు పెంచాలి



వినతిపత్రం ఇస్తున్న ఎన్‌పీఆర్‌డీ నాయకులు

రామన్నపేట : వికలాంగుల పింఛన్ రూ.6వేలకు పెంచాలని జాతీయ వికలాంగులహక్కుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ డిమాండ్ చేశారు. వెల్లంకిలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పింఛన్ పెంచాలని కోరుతూ బుధవారం మండలంలోని వెల్లంకి పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చి పదకొండు నెలలు గడుస్తున్నా దివ్యాంగులకు ఇచ్చిన హామీ అమలు దిశగా ప్రయత్నాలు మొదలు పెట్టలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో తాటిపాముల జంగయ్య, మంగ శ్రీను, పెండెం జానీ, జినుక మహేష్, కె.భిక్షమయ్య, గజం ప్రసాద్, తాటిపాముల అంజమ్మ, జి.నరసింహ, బి.రాకేష్‌రెడ్డి, బి.వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సదస్సును జయప్రదం చేయాలి



కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

భువనగిరిరూరల్ : రజక వృత్తిదారుల సంఘం జిల్లా సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ వడ్డెబోయిన వెంకటేష్ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని చందుపట్ల, వీరవెల్లి గ్రామాల్లో బుధవారం సదస్సుకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 26 న జిల్లా కేంద్రంలో రజక వృత్తిదారుల జిల్లా సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. రజకులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రజక వృత్తిదారులు సదస్సులో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో సిరికొండ ఆంజనేయులు, మరిపెల్లి కిష్టయ్య, సిరికొండ శ్రీశైలం, సిరికొండ దేవదాస్ ,సిరికొండ ధనంజయ, లక్ష్మయ్య పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

మోత్కూరు : ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జంగ శ్రీను అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ విజయోత్సవ సభలో సీఎం రేవంత్‌రెడ్డి ఇష్టం వచ్చిన రీతిలో మాట్లాడటం సమంజసం కాదన్నారు. కనుమరుగు చేయడానికి కేసీఆర్ మొక్క కాదని మహావృక్షమన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు మర్రి అనిల్‌కుమార్, సింగిల్‌విండో డైరెక్టర్ పురుగుల మల్లయ్య, జిల్లా యువజన నాయకులు కూరెళ్ల పరమేష్, మొరిగాల శ్రీను, అన్నందాసు విద్యాసాగర్, పురుగుల రమేష్, శ్రీను, నల్ల పక్కీరు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జంగ శ్రీను

మహిళా సంక్షేమానికి ప్రభుత్వం కృషి

రామన్నపేట : మహిళా సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు గాదె శోభారాణి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆ మంత్రివర్గం, నామినేటెడ్ పదవుల్లో సీఎం రేవంత్‌రెడ్డి మహిళలకు సముచిత స్థానం కల్పించారన్నారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం ఐదునెలల వడ్డీని విడుదల చేశారన్నారు.

బీసీ బాలికల గురుకులంలో పుస్తక ప్రదర్శన



పుస్తకాలను తిలకిస్తున్న విద్యార్థినులు

బీబీనగర్: గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని బీసీ బాలికల గురుకుల పాఠశాలలో బుధవారం పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాధవి , వైస్ ప్రిన్సిపల్ మీనాక్షి, లైబ్రేరియన్ షర్మిల, వార్డెన్ ప్రత్యూష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదు

వలిగొండ : మండల కేంద్రంలో టీడీపీ భువనగిరి పార్లమెంటరీ అడహక్ కమిటీ అధ్యక్షుడు కుందారపు కృష్ణమాచారి అధ్వర్యంలో బుధవారం ఆ పార్టీ సభ్యత్వ నమోదును నిర్వహించారు. కార్యక్రమంలో కల్లూరు నవీన్ కుమార్, బైరు లక్ష్మ య్య, శ్రీనివాస్, శంకర్, వెంకటేశ్ పాల్గొన్నారు.